# చేపా! చేపా! చూస్తున్నావా?

## తెలిద్యూరి ఉష



ఉదయం పదిగంటలప్పుడు రెండు బస్సులు మారి బాంక్ కి చేరుకుంది గీత. అప్పటికే అర్ దీలు చూసే శశికళ తన సీటో కూర్చునుండడం చూసి గీత చిన్నగా నవ్వుతూ తన సీట్లో కెళ్ళిపోయింది. మేనేజర్ రూమ్ కెళ్ళి సంతకం చేసేసింది.

ఆ రోజు ఎస్ బి లు ఎక్కువగా నేతున్నాయి గీతకి. ఆ కొద్ది పనికే చాలా అలసిపోయింది. కారణం ఆమెకి తెలుసు! ఉదయంనుంచీ అన్నీ అశుభసూచనలే. పిక్త్సైన్స్ ఏదో హెచ్చరిస్తోంది. ఒక దెబ్బ తిన్నవాడికి అరుచితెల్సి మళ్ళీ ఎక్కడ దెబ్బ తగుల్తుందోనని భయపడ్తూ ఉంటాడు. అదే గీతలో ఉన్న భయానికి కారణం. ముఖంనిండా స్వేదబిందువులు చేసుకున్నాయి. కుడికన్ను ఆగకుండ అదురుతోందెందుకో!! పెదవులు దడదడా అదురుతున్నాయి. పెన్ పట్టుకునే శక్తిలేక దాన్నిజాగ విడిచి క్షణంసేపు సీటుకి జార్లపడి కళ్ళుమూసుకుంది.

ఎదురుగా ఎవరో మాట్లాడినట్లనిపించి కళ్ళు తెరచింది మెల్లిగా.

టైపిస్టు కరుణాకర్ "రేపే మన కొత్త మేనేజర్ రావడం అని అంతా ఆనందంగా ఎదురు చూస్తుంటే... మీరేమిటిలా దిగులుగా ఉన్నారు?" అన్నాడు

"ఆనందం ఎందుకని? ఏ మేనేజరయినా ఒకటేగా...." గీత క్లుప్తంగా అంది.

"అలానికాదు ఈ ఇన్-చార్జిగారి స్ట్రిక్ట్ పాలననుంచి తప్పించుకుని కాస్త గాలి పీల్చుకోవచ్చు. అయినా రాక. రాకపోతాన్నే ఇలాగే తగలడుతుంది!" అని మెల్లగాఅంటూ మేనేజర్ రూమ్ కేసి దొంగచూపులు చూసాడు

"ఆయన తన డ్యూటీ నిర్వహిస్తున్నారు ఇందులో నా కేమీ కఠినత్వం కనిపించటం లేదు!" అంది గీత

"మీరూ ఇలాగే అంటారా?" అని ప్రక్క సీటులోని శశికళ వైపు చూపులు త్రిప్పాడు

"నాకు మాత్రం అయినా సీట్లో ఉంటే గాలాడనట్టుగా ఉంటోంది...." అని శశికళ అనగానే కరుణాకర్ పూర్తిగా ఆమెవైపుకు తిరిగి ఆమెతో ఏదో మాట్లాడసాగాడు

అసలే తలనెప్పితో నున్న గీత వానకురుస్తున్నట్లుగా మాట్లాడుకుంటున్న వాళ్ళిద్దర్నీ చూసేసరికి మరీచిరాకుగా అయిపోయి ఆఫీసు ప్యూన్ అప్పలస్వామితో టీ చెప్పింది

"ఇది చాలా అన్యాయం! మాకూ ఇప్పించండి ...స్వామీ. మరో రెండు!!" గీత కేసి చూస్తూ ప్యూన్ కి చెప్పాడు కరుణాకర్.

లంచ్ అవర్లో గీత టిఫిన్ బాక్స తీసుకుని లేవబోతోంటే శశికళ "ఈ రోజు మా ఇంటికి రా!" అంది వారిస్తూ.

ఆఫీసుకి దగ్గరే వాళ్ళిల్లు. అందుకే 'సరే' నంటూ దారి తీసింది గీత.

శశికళ భర్త కె బి ఎన్. కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్! రవ్వల్లాంటి ఇద్దరు మగపిల్లలు, నిండైన ఇల్లు ... కలతలులేని కాపురం. గీత హృదయపు లోతుల్లోంచి బరువైన నిట్టూర్పు ఒకటి వేగంగా బయటికి వచ్చింది. దానికర్థం ఒక మాటలో చెప్పాలంటే "ఇవేమీ ఆమెకి లేవని."

గీత తెచ్చుకున్న చపాతీలు శశికళకి పంచితే శశికళ అప్పటికప్పుడు చేసిన ఉప్మా గీతకి పెట్టింది. వెంటనే టీ ముగించుకుని ముఖాలు కడుగుకుని టాయిలెట్ అయి బయల్దేరారు.

"గీతా! నువ్వు జీవితంలో ఏమైనా నష్టపోయావా? ఇలా అడుగుతున్నందు కేమీ అనుకోవుగా...." బాంక్ దగ్గరిలోకి వచ్చేసాకా ఇంక ఉండబట్టలేక అడిగేసింది శశికళ.

గీత క్షణంసేపు తెల్లబోయింది. శశికళ ఇలా అడుగుతుందనుకోలేదెప్పుడూ.

"ఎప్పుడూ ఏమీ పోగొట్టుకోకూడదని.... చెప్పింది మెల్లగా.

> ఎవరు చూడగలరీ పాపపుకృత్యాన్ని? గీతలో ఏదో తెగింపు వచ్చేసింది ఒక్కసారిగా పిట్టగోడనానుకుని క్షణంసేపు నిండుగా ప్రవహిస్తున్న నీళ్ళలోకి చూసింది. నల్లటి జడలో తెల్లని సిరిమల్లెలా ఆ నల్లని నీళ్ళపై చందమామనవ్వుతూ తేలుతున్నాడు. గీతకి చప్పున ఏదో స్ఫురించింది



"అంత పిరికి దానవన్నమాట!"

"జాగ్రత్త పిరికితనమవుతుందనుకోను!"

"నీదో విచిత్ర వ్యక్తిత్వం...." శశికళ మరి తర్కించలేక అనేసింది.

గీత నవ్వింది. ఆ నవ్వులో నిజంగా ఆమె వ్యక్తిత్వం తేటతెల్లమవుతోంది

* * *

ఘ్నాడు కొత్త మేనేజర్ వస్తాడని ముందుగానే సీట్లోకి చేరిపోయింది గీత

ఇన్-చార్జి ప్రకాశం మేనేజర్‌కి అందర్నీ పరిచయం చెయ్యసాగాడు.

చివరగా గీత వంతు వచ్చింది

"ఈమె మిస్ గీత! ఈ మధ్యే కన్‌ఫర్మ్ అయ్యారు!" అని వినిపించడంతో తలెత్తింది.

ఎదురుగా నున్న మేనేజర్ రూపాన్ని చూసేసరికి గుండె క్షణం పాటు లయతప్పింది.

అప్రయత్నంగా చేతులు జోడించింది. ఆపై కళ్ళెత్తి చూడలేకపోయింది.

'మీట్ మిస్టర్ రవిచంద్ర!" అని ప్రకాశం అనడం గీత చెవులకి సోకింది.

రవిచంద్ర గిర్రున వెనక్కి తిరిగాడు

సాయంత్రం ఇంటికెళ్ళకుండా గీత తిన్నగా బారేజ్‌పై కెళ్ళింది ఆ చల్లటి గాలులు గీత లోని విస్సత్తువను పోగొట్టసాగాయి.


ఉదయం రవిచంద్రని చూసిన వెంటనే మూర్ఛబోయిన మేధ ఇప్పుడు మెల్లిగా షేల్కొంది.

'తనకంటే దురదృష్టవంతులెవరైనా ఉంటారా ఇంకా?

ఏమిటీ జీవితం?

అవాంఛనీయమైన సంఘటనల్ని ఏరికూరి





వచ్చినట్టు మోజ్యు అంటూ మెడలో గుది బండలా వెయ్యటమేనా దీని విధి?

ఛీ.... ఛీ.... ఇటువంటి బ్రతుకు బ్రతక్కపోతేనేం?

ఆ పులి మళ్ళీ ఈ జింకను వేటాడడానికే వచ్చిందా?

లేక కేవలం ఇది యాదృచ్ఛికంగానే జరిగిందా?

ఈ సారి కూడా తను ఓడిపోవటం ఖాయమేనా? అదివరకున్న ఆత్మస్థయిర్యం ఇక ముందు తనకుంటుందా?

ఒకవేళ పిరికితనంతో పోట్లాడేశక్తిలేనిజింక పులినోట పడక తప్పదా?

చావే తథ్యమైనపుడు .... అందరిలో హీనంగా వేలెట్టి చూపబడేలా చచ్చేకంటే.... ఎవరికంటాపడని ఈ చీకటిలో తనే ఈ కృష్ణా తల్లి ఒడిలో ప్రశాంతంగా నిద్రిస్తే ఎంత హాయిగా ఉంటుంది!

ఎవరు చూడగలరీ పాపపుకృత్యాన్నీ?

గీతలో ఏదో తెగింపు వచ్చేసింది ఒక్కసారిగా పిట్టగోడనానుకుని క్షణంపేపు నిండుగా ప్రవహిస్తున్న నీళ్ళలోకి చూసింది నల్లటి జడలో తెల్లని సిరిమల్లెలా ఆ నల్లని నీళ్ళపై చందమామ నవ్వుతూ తేలుతున్నాడు.

ఆ నవ్వు చూసేసరికి గీతకి చప్పున ఏదో స్ఫురించింది. 'అవును తను లేకపోతే ఆ చిన్ని సుధాకర్ ఏమౌతాడు' అంతే గీతలో భావాల వరద ఒక్కసారిగా ఆగిపోయింది.

మరి మధు?

"ప్చ్! మధు ఎంత కుమిలిపోతాడో తన అంతరంగానికే తెలుసు!"

గీత వెనుదిరిగి తలొంచుకుని గబగబా నడవసాగింది. బారేజ్ చివరికంటా వచ్చేకా ఎవరో ఆపినట్టుగా ఆగిపోయాయి గీత పాదాలు

ఆమె ఎదురుగా రవిచంద్ర! అతను కూడా కాలు కదపలేనట్టు ఆగిపోయాడు.

ఆ శరత్కాలపు వెన్నెల్లో ఒకరి కళ్ళల్లో భావాలు మరొకరికి స్పష్టంగా అగపడుతున్నాయి

గీత కళ్ళల్లో అంతులేని అసహ్యం! రవిచంద్ర కళ్ళల్లో పొంగి పొరలుతున్న ఆనందం.

అది—జింక తన చేతికి చిక్కిందని పులి పడే ఆనందం.

గీత నేలకంటుకుపోయినట్టున్న తన పాదాలని బలవంతంగా పెకిలించుకుని అతన్ని దాటి వడివడిగా ముందుకెళ్ళిపోయింది.

* * *

రిజిష్టర్‌లో సంతకం పెడుతూండగా గీత చెయ్యి గజగజా వణికింది. ఎదురుగా సీటో రవిచంద్ర తీక్షణంగా చూస్తున్న చూపులు గీత వంటిని మాడ్చేస్తున్నాయి.


గీతలో మథనం! గీత రక్తమంతా చిలకబడుతోంది వెన్నలా వేదన పుట్టుకొస్తోంది.

ఆ నిస్సహాయ స్థితిలో ఆమెకేదీ దారి?

పులి ఎదురుగా జింక ఆహారం తీసుకోగలదా? సృష్టిలో ఎప్పుడైనా ఈసంఘటనసలు జరిగిందా?

ఆ రోజే శశికళతో అంది గీత. "నేనీ ఉద్యోగం ఇంక చెయ్యలేనేమో" అని.

"ఏం శ్రమ ఎక్కువగా ఉంటోందా? పోనీ నేనూ హెల్ప్ చేస్తుంటాను. అంతే గానీ బంగారంలాంటి జాబ్ వదులుకోకు" అంది శశికళ.



ఉద్యోగం

"మీ అబ్బాయికి ఉద్యోగం దొరికిందా?" అడిగాడు గున్నాధం, రంగనాధాన్ని.

"ఇంకాలేదు...." చెప్పాడు రంగనాధం

"మరేం చేయదల్చుకున్నాడు?"

"వృద్ధాప్య పింఛనుకోసం అప్లికేషన్ పెడుతున్నాడు...." చెప్పాడు రంగనాధం

—కె గోపాలకృష్ణగుప్తా (ఆత్మకూరు)

"కాని నా శక్తి మించినది"

"ఇంతవరకూ బాగానే ఉన్నావుగ నిన్నటి నుంచీ నీలో ఏదో మార్పు వచ్చింది కదూ!"

అవునన్నట్టు తలూపింది గీత

ఇంట్లో సమస్యలేమున్నానా? దేని గురించయినా బెంగగా ఉందా?" శశికళ హృదయం చాలా సున్నితమైంది

"నేను పోతే.... నా బాబుని ఎవరు చూస్తారని...."

శశికళ పక్కనే హైడ్రోజన్ బాంబు పేలినట్టుగా అదిరిపడి "నీకూ.... నీకూ.... పిల్లవాడున్నాడా?" అంది పెదాలు తడిచేసుకుంటూ

గీత తలొంచుకుంది.

"నువ్వింకా అవివాహితవనుకున్నాను!"

ఆశ్చర్యం. నువ్వింత అమాయకురాలవా? అన్న జాలీ మిళితం అయి వచ్చాయామాటలు


గీత చూపులు శూన్యంలో చిక్కుకున్నాయి

"గీతా! నువ్వే విషయాన్ని గురించి ఆలోచించకు. తెలుసో, తెలియకో.... బిడ్డనికన్నావు నీ జీవితం కత్తిమీద సాములా ఉంది నువ్వు చాలా సున్నితమైన గాజుపలక మీద నడుస్తున్నావ్! నీ తల్లిదండ్రులకిది తెలియును కదూ! బాబుని నాకివ్వు. కొంతకాలం నేను చూసుకోగల్ను ఇంతకీ బాబుకి ఎన్ని నెలలుంటాయి?" అంది శశికళ తన సంపూర్ణ సహాయాన్ని స్నేహితురాలికి అందివ్వాలన్న ఆతృతతో.

గీత పకపకా నవ్వింది.

శశికళ నిర్ఘాంతపోయిందా నవ్వుచూసి.

కళ్ళు తెరిచాయి!





## స్థిరాస్థి

వరంధామయ్య గారింటికి వచ్చాడు ఇన్‌కమ్‌టాక్స్ అధికారి.

"మీకువున్న స్థిరాస్థి ఏమిటి?" అడిగాడు.

"పోయిన సంక్రాంతినించీ మా ఇంటోనే కిష్ట వేసుకుని కూర్చున్న అల్లుడుగారు" చెప్పాడు పరంధామయ్య

—కె. జయకృష్ణ (సిద్ధిపేట)

"ఇంకా నయం మా బాబుకి ఎన్ని రోజులు అన్లేను. వాడికి అయిదేళ్ళిప్పుడు।" అంది ఇంకా నవ్వుతూనే

"చాల్లే నీ జోక్! అసలు నీకు పిల్లా లేదు పీచూ లేదు .... నేనీ రోజు నీకు కాలక్షేపానికి దొరికాను గాబోలు...." అనుకుంటూ శశికళ వెళ్ళిపోయింది.

గీత ఇంటికెళ్ళేసరికి కాంపౌండ్‌లో ముగ్గురు మగపిల్లలు ఆడుకుంటున్నారు సుధాకర్! ఇదిగో ఈ మిఠాయిని కుమార్‌కీ మిత్రాకీ పెట్టు" అని తన కొడుక్కి అందిచ్చింది.

పిల్లలు దాన్ని తినడం చూసి తృప్తిగ నవ్వుకుంది

ఇంట్లో ఎంతటి ప్రశాంతత। ఆఫీసులో ఎన్ని భయాందోళనలు? "గీతా, ముఖం అలా వాడిపోయిందేమ్మా?" మధు అడిగాడు

తనలో చెలరేగే భావాలను అణచుకుంటూ "ఏం లేదు- నిన్నొక సంఘటన జరిగింది ... అది నా జీవితాన్ని మళ్ళీ ఏ దరికి ఈడ్చుకెళ్ళిపోతుందోనని నా హృదయం తల్లడిల్లుతోంది" అంది. గీత చెక్కిళ్ళపై కన్నీరు దొర్లింది,

"అసలేం జరిగిందో చెప్పమ్మా!" అనునయించాడు మధు

"రవిచంద్ర మా మేనేజర్‌గా వచ్చాడు..!"

ఉరుములేని పిడుగులు కూడా పడతాయని పించింది మధుకి వెంటనేసర్దుకుని "ఊహూం, ఏమన్నా అన్నాడా? నిన్ను గుర్తుపట్టాడా?" అడిగాడు మెల్లిగా అతనిలో ఏదో కదిలింది

"జింక వాసన పులికెప్పుడూ గుర్తే! నన్ను మింగేసేలా చూసేడు"

"నీచుడు।" అన్నాడు కర్కశంగా ఆ పదానికర్థం ఎటువంటి వాళ్ళకన్వయించాలో అతనికి బాగా తెలుసు.

"నువ్వేం భయపడకు! అతను మాట్లాడించినా...."

"కానీ డ్యూటీ విషయాల్లో తప్పదుగా....'

గతానికి సంబంధించిన సంభాషణలు ఉద్దేశపూర్వకంగా అతను కల్పిస్తే సమాధానం ఘాటుగా చెప్పెయ్యి!" అని ధైర్యాన్నిచ్చేడు

గీత తలూపి. లోపలికెళ్ళి స్నానంచేసి వస్తూంటే మధు తల్లి పూర్ణమ్మగారు పూజ చేస్తున్నారు గీత ఆ దేవుళ్ళకి భక్తిగా నమస్కరించింది ఆవిడ ప్రతీసాయంత్రం కూడా పూజ చేస్తారు

"లలితగారు పంతగెత్తే గాని వచ్చేటుగా లేరు!" అంది గీత ఆవిడ్ని ఉద్దేశిస్తూ "అవునమ్మా!" అన్నారావిడ

గీత అలసటగా తన గదిలోకెళ్ళి పడుకుంది,

గతంరాక్షసిలా కబళించాలనుకుంటూంటే.. వర్తమానం.... అభయ హస్తమిస్తోంటే...., భవిష్యత్తు ఏదో ఆశని చిగురింపజేయాలని చూస్తోంది.

ఈ మూడింటి మధ్యా నలిగిపోతూంటే, పూర్ణమ్మగారొచ్చి భోజనానికి పిల్చేరు గీతని

* * *

"మేనేజర్ పిలుస్తున్నారు!" అని ప్యూను చెప్పగానే అదురుతున్న గుండెల్తో ఆ గదిలోకి అడుగు పెట్టింది గీత.

చేతిలో నున్న కాగితంలో ఏదో చూస్తున్నట్టుగా నటిస్తూ "మనకి ఏ బిడ్డ కలిగింది?" అని రహస్యంగా అడిగాడు రవిచంద్ర.

గీతకి ఊపిరాడనట్టయింది.

"ఊఁ చెప్పు....!" అన్నాడు మరోసారి

"నాకు బాబు పుట్టాడు! ఇదడగడానికేనా పిల్చింది?" కోపంగా అనేసి చటుక్కున వచ్చేసింది.

నాలుగు తలుపులు వేసి బెదిరిస్తే పిల్లికి కూడా తెగింపు వస్తుంది

రవిచంద్ర ఏదోమిషతో గీతతో ఎక్కువగా మాట్లాడేవాడు. గీత ఎంత చీదరించినా అతడు జవాబుగా నవ్వేసేవాడు

మరోరోజు "ఎలా ఉన్నావ్?" అంటూ ఆపేసి అడిగాడు.

"అంటే....?"

"అదే బాగున్నావని।"

"ఇదీ మరీ బాగుంది। నీటిలోని చేపపిల్లని ఒడ్డునవదేసి 'చేపా। చేపా!! ఎలావున్నావు?' అంటే ఏం చెప్తుంది. గిలగిలా కొట్టుకుంటూంటే చూసి ఆనందించవచ్చుగాని." అనేసి విసవిసా వెళ్ళిపోయింది.

ఆ రోజు ఆదివారం గీత తలంటుకుని కురులు ఆరాలని వదిలేసి పిల్లల్తో ఆడుకుంటోంది.


గేటు చప్పుడైతే తలెత్తింది.

రవిచంద్ర లోపలి కొస్తున్నాడు

'మైగాడ్। ఇతనికి తన ఇల్లెలా తెల్సింది?' రెప్పెయ్యటం మర్చిపోయింది. "గుడ్ మార్నింగ్!" అనేసి వరండాలోనున్న కుర్చీలో కూర్చున్నాడు

ఆ చొరవకి మరీ ఆశ్చర్యపోయింది.

గీత మెల్లిగా లోపలికొచ్చి తలుపుకానుకుని



నిల్చుంది. 'పూర్ణమ్మగారు కనకదుర్గ గుడి కెళ్ళారు. మధు కూరలకని ఇప్పుడే వెళ్లాడు. ఇంట్లో ఎవరూలేరు ఎలా ?' గీతలో భయం చోటు చేసుకుంది.

మాటలు రాని బొమ్మలా నిలబడిపోయింది.

రవిచంద్ర ఏదో కావాలని వాగేస్తున్నాడు.

"అవునూ. వీళ్ళు ముగ్గురూ నీ పిల్లలేనా?" అడిగాడు.

గీతేమీ పలకలేదు.

"అన్నట్టు నీ భర్త." అతనలా అంటూండగానే మధులోపలికొస్తున్నాడు చేతిలో నిండుగానున్న సంచీ వుంది.

రవిచంద్రని చూడగానే మధు కనుబొమలు ముడివేసుకున్నాయి మధుని తేరిపారా చూసిన రవిచంద్ర కళ్ళు ఆశ్చర్యంగా విచ్చుకున్నాయి.

మధు రవిచంద్ర కెదురుగా కుర్చీ జరుపుకుని కూర్చున్నాడు.

"అదేమిటి గీతా.... అలానిలబడిపోయావ్? ఇతనెవరో తెల్సా.... అదివరకు మా యింట్లోనే ఒక రూమ్‌లో ఉండేవారు కదండీ...." అని రవిచంద్ర వైపు చూశాడు

ఇబ్బందిగా తలూపేడు రవిచంద్ర.

"ఈయనే మా మేనేజరుగారు!" గొంతు పెగుల్చుకుని చెప్పింది గీత.

"అలా చెప్పావు కావే? సరి.... వెంటనే కాస్త కాఫీ పొయ్యి లేకపోతే బావుండదు!" అన్నాడు భోళాభోళీగా

గీత లోపలి కెళ్ళిపోయింది

"మీరప్పుడు ఫైనల్ బి కాం చదివేవారు గదండీ!" అన్నాడు మధు

రవిచంద్ర కాగతం గూర్చి మాట్లాడాలని లేదు. మధు మాత్రం దాన్నే పట్టుకులాగుతున్నాడతని అతనిపై తెగ కోపం వచ్చింది.

తీగ పట్టుకులాగితే డొంకంతా వచ్చే సెయ్యచ్చు!

ముళ్ళమీదున్నట్టుగా బాధపడిపోతున్నాడు రవిచంద్ర

గీత కాఫీలు తెచ్చింది.

కాఫీ తాగుతూ ఓరకంటితో రవిచంద్రనే గమనిస్తున్నాడు మధు.

"వీరేనాండి మీ భర్త?" గీతనడిగేడు రవిచంద్ర.

గీతేదో అనేలోపునే మధు "ఆఁ! నేనే.." అనేశాడు.

పిల్లలంతా లోపలికొచ్చేశారు కాఫీకని కుమార్‌ని దొరకపుచ్చుకున్నాడు రవిచంద్ర.

"ఇతనిలో మీ ఇదరి పోలికలూ కాక మరెవరివో ఉన్నాయండీ!" అంటూనావ్వాడు.

ఆ నవ్వు కర్కశంగామారి గీత హృదయాన్ని కోసింది.

"వాడుకాడండి! ఆ పెద్దాడు సుధాకర్‌కే మా పోలికలు రాలేదు." తకీమని అన్నాడు మధు.

చెంపదెబ్బ తిన్నట్టుగా రవిచంద్ర ముఖం గంటుపెట్టుకున్నాడు.

"ఈమధూ ఎంత తెలివైనవాడు తను కొట్టిన దెబ్బ తనకే తిప్పికొట్టాడు నిజమే! సుధాకర్‌లో తన పోలికలు స్పష్టంగా కనిపించడం లేదూ...."

"అన్నట్టు మీకింకా వివాహమైనట్టు లేదల్లే ఉంది?" అన్నాడు మధు.

"వివాహం చేసుకున్నప్పుడు వధువుగురించి క్షుణ్ణంగా చూసుకుని చేసుకోవాలండీ! నా స్నేహితుడొకడున్నాడు పాపం అతను పెళ్ళిచేసుకున్నాడు కొద్దిరోజులకి తెల్సిందట తాను నాలుగు నెలల గర్భవతిని కట్టుకున్నానని. కానీ ఏంచేస్తాడు? చచ్చినట్టు ఆ కొడుకుని లోకం కోసం తన కొడుకుగానే పెంచుకుంటున్నాడు. అప్పటినుంచీ నాకు వివాహమంటే భయంగా ఉందండి ఎలాంటిదొస్తుందో ఏమో....!" అన్నాడు కనుకొలుకుల్లోంచి గీతని పరీక్షిస్తూ.

"అవునవును! కానీ ఆ అమ్మాయికా స్థితిని కల్పించిన కేటు ముంచిపోయాడే ఆ వెధవదే తప్పంతాను అమాయకులైన అతివల్ని మోసం చేసే అభడచోర్‌లకన్నా అటువంటియువతిని తెల్సీ సంసారం చక్కగాచేస్తున్న ఆ సంస్కారవంతుడ్ని నేను పొగడకుండా ఉండలేకపోతున్నాను ఏమంటారు? మీ స్నేహితుడులాంటి ఉన్నత హృదయులెంతమంది ఉన్నారీ సమాజంలో!!" అన్నాడు మధు చిర్నవ్వుతో.

మరోసారి చావుదెబ్బ తినాల్సివచ్చినందుకు రవిచంద్ర ముఖం నల్లగా మాడిపోయింది.


* * *

నెలరోజులు గడిచాయి!

లంచ్ టైమ్‌లో ఒంటరిగా టిఫిన్ తీసుకుంటున్న గీతని చూసేసరికి రవిచంద్ర ఆమె దగ్గరకి రాకుండా ఉండలేకపోయాడు

"ఊఁ మంచివాడే దొరికాడన్నమాట మనువాడేందుకు!" అన్నాడు సంభాషణకుపక్రమిస్తూ.

"ఏమిటీ?" అంది అయోమయంగా గీత



తినేస్తే

భద్రాచలం. కొడుకును వెంటపెట్టుకుని జూకి వెళ్ళాడు


సింహాలున్న బోను దగ్గరకు తీసి కెళ్ళాడు కొడుకుని.


"నాన్నా! నాన్నా! నిన్ను ఆ సింహం తినేస్తే నేను ఏ నెంబరు బస్సు ఎక్కి ఇంటికి వెళ్ళాలి?" అడిగాడా పుత్రరత్నం అమాయకంగా.

-పి. శ్రీనివాస్ (ఎల్లారెడ్డి)

నచ్చినట్లేనా?

కృష్ణంరాజు





ఒక్క గుణం

పెళ్ళయిన పార్వతి మొదటిసారి పుట్టింటికి వచ్చింది. తల్లి తాయారమ్మ అడిగింది.

"మీ ఆయన సిగరెటు కాల్చడంటావ్ బ్రాందీ పుచ్చుకోడంటావ్. పేకాట ఆడడంటావ్. సినిమాలు చూడడంటావ్. మరి ఆయనగురించి అలా బాధపడతావేం?"

"అలాంటి చెడుగుణాలేమీలేవు కానీ అబద్ధాలుచెప్పే ఒక్కగుణం మాత్రం వుంది" అంది పార్వతి.

—జి. వెంకటేశ్వరరావు (అంబాజీపేట)

తింటున్న టిఫిన్ వదిలేసి.

"అదే మా ఇంటి ఓనర్ కొడుకు మధు."

"నీలాంటి వలపన్నే వాళ్ళున్నప్పుడు అలాంటి మహనీయులూ ఉంటారు!"

"చపట అని అన్లేక అలాగంటున్నావ్!"

"షటప్ ఆయన్ని గురించొక్క మాట మాట్లాడే అర్హత నీకు లేదు."

"ఓహో! నాలుగు నెలల గర్భిణీని పెళ్ళాడేంత...."

"ఆపు ...ఆయన నన్ను వివాహం చేసుకోలేదు."

"మరి? ఒకడు నా కొడుకై తే ఆ ఇద్దరూ....?"

"ఆయన భార్య లలితకి పుట్టినవాళ్ళు"

"ఆవిడకి తెల్సిందీ సాగుతోందన్నమాట మీ సంబంధం." మాటల్తో మనుషుల్ని నరక యాతన పెట్టడం అతనికి బాగా తెలుసు.

"ఛీ ...ఛీ....నాకూ. తనకీ తండ్రీ కూతుళ్ళకి. అన్నాచెల్లెళ్ళకీ. అక్కాతమ్ముళ్ళకి.... ఇద్దరు మంచి స్నేహితులకీ మధ్య ఉండే బంధమే మాది. నీలాంటి నీచుల కళ్ళకి అలాంటివి ఆనవ్!" అంది ఆవేశంగా

"థాంక్ గాడ్!" అనుకుని "ఇదీ ఒకందుకు మంచిదే గీతా! ఇప్పటికైనా మించిపోయింది లేదు నాకింకా పెళ్ళికాలేదు మోడైన నీబ్రతుకు మళ్ళీ చిగురించవచ్చు...."

గీత అపరకాళిలా అయింది. "ఆపు నీ మెరమెచ్చు మాటలు! నీ పాశవికతకు బలైన నేనుజీవచ్ఛవంలా ఇన్నేళ్ళూవెళ్ళదీసాను నా బ్రతుకు మోడవుతుందని తెల్సీ నన్ను వదిలేసావ్!! ఇప్పుడు నాకు సంపాదనుందని.. నా దగ్గరకు రావాలనుకోకు...."

"నన్నర్థంచేసుకో గీతా! నీకు నెలతప్పడం.. చేతిలో పైసాలేకుండా మనం ఏలూరు వెళ్ళిపోవడం... ఇంట్లోవాళ్ళనెదిరించలేని...."

"నీదారి నువ్వు చూసుకుపోయేవు కానీ. కూడా తీసుకొచ్చిన నన్ను నట్టేట్లో ముంచావ్. చల్లని చెరువులో తోటి చేపపిల్లల్తో ఆడుకుంటూ ఈదుకుంటూపోతున్న నాకు గాలం వేసావు. అమాయకంగా నీ ఎరఆకర్షణకు లోనయ్యాను నిండా పద్దెనిమిది కూడా లేని ఆ తెల్సీతెలియని వయస్సులో నీతో వచ్చేసాను అందుకు కొంచెంకూడా జాలిలేకుండా నువ్వు నన్ను నడిసముద్రంలో వదిలేసావు ఆ చిన్న చెరువే తప్పా మరేదీ తెలియని నన్ను ఎక్కడ పడేసావో తెల్సా? తిమింగలాలు. ఏక్షణంలోనైనా కబళించెయ్యాలని చూసే నీటిజంతువుల మధ్య! ఏదో కెరటం నన్ను ఒడ్డుమీదకు విసిరి కొట్టింది ఎండదెబ్బకు గిలగిలాకొట్టుకున్నాను. ఎందరి కాళ్ళక్రిందోపడి నలిగిపోవాల్సి నన్ను .... ఒక మహాపురుషుడు తనదోసిలినిండా నీరు నింపుకుని నన్నందులోవేసి నాకు పునర్జన్మ ప్రసాదించాడు. అతడెవరో తెల్సా మధు! నన్ను ఆనాడు నీరూంలో వదిలేసి వెళ్ళిన వారం దాకా నీజాడకోసం వెతికి వెతికి. చివరికా నిర్ణయానికొచ్చాడు ఇంటర్‌పాసైన నన్ను బి ఏ ప్రైవేటుగా చదివించి ఈఉద్యోగం వచ్చేదాకా ఆశ్రయమిచ్చాడు.

బ్రతుకుమీది విరక్తితో నేనాత్మహత్యకు ప్రయత్నిద్దామనుకున్నాను. ఏదో అదృశ్య హస్తం నన్నువారించింది. ముసిరిన మబ్బుల్ని విడగొట్టుకుని వెలుగులదారిని వేసుకుంటూ సూర్యుడిలా బాబు ఈప్రపంచంలోకొచ్చాడు."

గీత చెప్పడం ఆపింది

రవిచంద్రలోనూ ఉన్నమానవత్వం కళ్ళు విప్పింది ఆకళ్ళనుంచి కన్నీరుకారింది.

"ఇప్పుడు బాధపడొద్దు! మీకూ. నాకూ కూడా దెబ్బుంది. కానీ చిత్రం.... ....మీకింకా మనసుండొచ్చు....నామనసు మాత్రం గాజుపాత్రలా పగిలిముక్కలైంది. దాన్ని తిరిగి అతకడం మీకసాధ్యం!! అలాని కోరుకోవడం లేదు నేను" అని రవిచంద్ర కళ్ళల్లోకి క్షణం సేపుచూసింది గీత.

"నాకీజన్మకి నాబాబు చాలు! నాకథవింటే బాబుకడుపు చెరువౌతుంది. మళ్ళీ నాకో చల్లని చెరువేర్పడిందన్న నిశ్చింతతో నేనెళ్ళిపోతా!!" అనేసి గీత వేదాంతిలా నవ్వింది

ఆనవ్వు రవిచంద్ర హృదయాన్ని సున్నితంగా కోసింది! ఆబాధననణచుకుందుకు గట్టిగా కళ్ళుమూసుకున్నాడు. తిరిగి కళ్లుతెరిచేటప్పటికి గీత అతనికి కనిపించలేదు.

మర్నాడు ఆఫీసులో అందరికీ శశికళ చెప్పింది "గీతకి వైజాగ్ ట్రాన్స్‌ఫర్ అయింది" అని. *

